# జంబూద్వీపం

తనికెళ్ళ భరణి

# కొక్కొరోకో

తనికెళ్ళ భరణి

# ఛల్ ఛల్ గుర్రం !

తనికెళ్ళ భరణి

# జంబూద్వీపం

**ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం...**

**నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం...**

(తుఫాను... పడవ మునిగిపోయింది. లైట్స్ ఆఫ్.... లైట్స్ ఆన్)

సముద్రంలోంచి నందీ, ప్రజాపతీ కొట్టుకుంటూ వచ్చారు. బృహస్పతి దాక్కున్నాడు. కాసేపయ్యాక నంది మెల్లగా లేచాడు. రాజు దగ్గరకు వస్తూ...)

నంది : మహారాజా... మహారాజా (మహారాజు కదల్లేదు. ముక్కుదగ్గర చెయ్యి పెట్టి చూశాడు.) మహారాజా! (వెర్రిగా కేకపెట్టి ఏడుస్తున్నాడు.) ప్రభూ మిమ్మల్ని కాపాడుకోలేకపోయాను, నన్ను...

బృహస్పతి : ఉష్! అసుర సంధ్యవేళ ఏమిటా శోకాలు?

నంది : మహారాజుగారు మరణించారు...!

బృహస్పతి : చక్రవర్తులైనా చావాల్సిందే...! ఏం నువ్వు శాశ్వతమా? అవునూ... నువ్వాయన సేవకుడివా?

నంది : చిత్తం...!

బృహస్పతి : నువ్వు బ్రతికే ఉన్నావుగా! మీరాజెలా పోయాడు?

నంది : అదేమిటి...

బృహస్పతి : రాచపీనుగు తోడు లేకుండా పోదుగా!

నంది : లేదు, గుండె కొట్టుకోవడం లేదు.

బృహస్పతి : (వెర్రిగా నవ్వి) కొట్టుకోవడానికి... రాజులకి గుండెలెక్కడుంటాయి.

నంది : మా ప్రజాపతి మహారాజు అందరిలాంటి వాడూ కాదు.

బృహస్పతి : ప్రజా... పతి అంటే ప్రజలకి మొగుడు... అవును అందరిలాంటివాడు కాడు... వీడు బ్రతికున్నప్పుడు మీరు వెధవలైతే, పోయాడుగా ఇప్పుడు విధవలయ్యారు. గుళ్ళు కొట్టించుకోండి.

నంది : ఏయ్! రాజు పోయి పుట్టెడు దుఃఖంలో వుంటే నువ్వేమిటి?

బృహస్పతి : నీ పేరేమిటి?... ఆ... చెప్పకు... నే చెప్తా నీ పేరు 'నంది' అవునా?

నంది : (ఆశ్చర్యంగా) నీకెలా తెలుసు?

బృహస్పతి : ఊహించా... అయినా రాజులకి సేవ చేస్తున్నావుగా అయితే పందీ... లేకుంటే నందీ...

నంది : రాజుగారి మరణం చూస్తే జాలేస్తుంది. రాజ లాంఛనాలతో గంధపు చెక్కల్తో... సైనిక వందనాలతో పోవల్సిన మహారాజుగారిలా దిక్కులేని వారిలాగ!

బృహస్పతి : ఏం ఫరవాలేదు! చచ్చిన వాడికి లాంఛనాలుంటే ఎంత... లేకపోతే ఎంత... అవును వీణ్ణి కాలుద్దామా? పూడుద్దామా?

నంది : వినలేక పోతున్నాను - పోయారు గదా! కనీసం రెండు నిమిషాలు గౌరవిస్తే నీ సొమ్మేం పోయింది.

బృహస్పతి : బ్రతికున్నప్పుడు లేకపోయినా చచ్చాక శవాన్ని గౌరవించే జాతికదా మనది... సరేలే శవాన్ని ఖననం చేద్దామా? దహనం చేద్దామా?

నంది : కాల్చాలంటే కర్రలు కావాలి! పాతాలంటే గొయ్యి తవ్వాలి.

బృహస్పతి : పోనీ 'నిమజ్జనం' చేద్దాం! చేపలన్నా తింటాయి. ఫర్వాలేదులే... పంచభూతాల్లో కల్సిపోతున్నాడు "పృథివ్యాప్తస్తేజో వాయురాకాశాత్" నిప్పు... లేకపోతే నీరు. పట్టు...

నంది : (రాజు కాళ్ళకు దణ్ణం పెట్టి శవాన్ని లేపబోయాడు. రాజు చేతిలో కత్తి బిగుసుకుంది.)

బృహస్పతి : కత్తి లాగు, వాడితోపాటు అదెందుకు?

నంది : (ప్రయత్నించాడు... రాలేదు.)

బృహస్పతి : కత్తి అంటే ఏమిటో తెలుసా? అధికారం. ముండా కొడుక్కి చచ్చినా ఇంకా మోజు పోలేదు.

నంది : ప్రభువుల సింహాసనం ఎవరు అధిష్టిస్తారో ఏమిటో?

బృహస్పతి : ఈ పాటికి వీడి తమ్ముడో... బావ మరిదో అల్లుడో... సొంత సంతానమో లేక ఏ ముండ కొడుకో ఎక్కేసుంటాడు.

ప్రజాపతి : (లేచి కత్తి దూసాడు) రేయ్...! ఎవడ్రా?... ఎవడ్రా? నా సింహాసనాన్ని అధిష్టించిన నా పుత్రుడు... ఎవడ్రా నా కుర్చీ ఎక్కిన నా కుక్క. వాడి తలతీసి కోట గుమ్మానికి వేళ్ళాడగడ్తాను. కోపమొస్తే నేను రాజును కాను... ఆఁ

నంది : (ఆనందంతో) ప్రభూ! మీరు చావలేదా?

ప్రజా : ఏం... మా చావు కోసంఎదురుచూస్తున్నావా... ఎవరక్కడ... నంది తలని ఏనుగుతో తొక్కించండి! ఆఁ... మేము మరణించడమా? బొందిలో ప్రాణముండగా అది జరగదు.

(తెర తీసేసరికి... స్టూలు మీద ఒకరి వెనుక ఒకరు చేతులు చాపి నిలబడి ఉంటారు. మృదంగం హోరు మొదలయ్యేసరికి... మెల్లగా చేతులు ఊపుతూ ఉంటారు. ఇద్దరూ దిగారు... ఒకర్ని చూసి ఒకరు ఆశ్చర్యపోయారు... పలకరించుకున్నారు. సంగీతం ఆగిపోయింది)

జోగి : మిమ్మల్ని ఎక్కడో చూశాను.

యోగి : బహుశా "జు" లో చూసి ఉంటారు.

జోగి : అబ్బే కాదండి

యోగి : లేదా జైల్లో చూసి ఉంటారు.

జోగి : అహ... అక్కడా కాదు... ఆఁ... కాలేజీలో

యోగి : నిజమేనండోయ్ నాకూ ఓ డిగ్రీ ఏడిసింది!

జోగి : అవునూ... మీరు బి.కాం కదూ... అదేనండీ మనం ఎకౌంట్స్ లెక్చరర్ని తెగ ఏడిపించేవాళ్ళం....

యోగి : జ్ఞాపకం వొచ్చింది... అవునూ మనక్లాసులో ఒక అమ్మాయి గూడా వుండేది.

జోగి : ఆఁ! నల్లగా శిల్పంలా వుండేది.

యోగి : ఆ శిల్పానికి నేను ప్రేమలేఖలు రాశాను!

జోగి : మీరూ... రాశారా... నేనూ కొన్ని వందల లౌలెటర్స్ రాశాను కాని ఒక్కదానికీ రిప్లై లేదు. అన్నట్టు మీకీ సంగతి తెలుసా? తర్వాత ఆ అమ్మాయి మన ప్రిన్సిపాల్ గారి అబ్బాయితో లేచి పోయిందిట!

యోగి : ఛ....ఛ... ఆ అమ్మాయి అలాంటిది కాదండీ ఎవడో గిట్టని వెధవ అలా ప్రచారం చేసి వుంటాడు. ప్రస్తుతం మీరేం చేస్తున్నారూ!

జోగి : నిరుద్యోగం... మీరు?

యోగి : నేనూ అదే! మీరు మరోలా అనుకోవద్దు... మీ పేరు మర్చిపోయాన్సార్!

జోగి : నా పేరు నేను మర్చిపోయా! అంతా నన్ను నిరుద్యోగి, నిరుద్యోగి అని పిలుస్తోంటే... అందులోంచే రెండక్షరాలు కట్‌చేసి "జోగి" అని పెట్టుకున్నా... మీ...

యోగి : నా పేరు యోగి.

జోగి : మీరు క్లాసులో ఎక్కడ కూర్చునేవారండీ...!

యోగి : అదేం ప్రశ్నండీ... తెలివైన కుర్రాళ్ళు ఎక్కడ కూర్చుంటారూ?!

జోగి : లాస్ట్ బెంచ్‌లో.

యోగి: నేనూ అక్కడే కూర్చునేవాణ్ని.

జోగి : అరే గమ్మత్తుగా వుందే నేనూ లాస్టు బెంచ్‌లోనే కూర్చునేవాణ్ని.

యోగి : భలేవారండీ... ఆ మూడేళ్ళూ లాస్టుబెంచ్‌లో నేనొక్కణ్నే కూర్చునేవాణ్ని.

జోగి : అసలు నేను తప్ప చివరి బెంచ్‌లో ఎవరూ లేరండీ బాబూ...

యోగి : మీరొక్కరే కూర్చునే వారా?

జోగి : అవునండీ ఒక్కణ్నే...

యోగి : ఒక్కరే!

జోగి : అవును మహానుభావా!

యోగి : అయితే...!

జోగి : మనిద్దరం.

ఇద్దరూ: ఒక్కటే...!!

**(డిజాల్వ్)**

ఇప్పుడు యోగి... ఆఫీసర్, జోగి... నిరుద్యోగి

జోగి : మే ఐ కమిన్ సార్!

యోగి : ప్లీజ్ కమిన్...

జోగి : ఇవి నా సర్టిఫికెట్లండి...

యోగి : పేరు...

జోగి : జోగి

యోగి : జోగి... అదేం పేరయ్యా సన్యాసాడిలాగా...

జోగి : మా వాళ్ళకి చాలాకాలం వరకూ పిల్లలు పుట్టకపోతే ఓ సన్యాసి మంత్రించి తాయెత్తు ఇచ్చాడండీ... ఆ తర్వాత ఏడుగురం పుట్టాం...!

యోగి : క్వాలిఫికేషన్స్...

జోగి : బి.కాం. సెకండ్ క్లాస్.

యోగి : డేటాఫ్ బర్త్...

జోగి : 14 జులై, 1955

యోగి : ఇవన్నీ నీ సర్టిఫికెట్లే అన్నమాట...

జోగి : యస్సార్.

# ఛల్! ఛల్! గుర్రం

(అదో మధ్య తరగతి కొంప. మాసిపోయిన దేవుడి క్యాలెండరు. ఓ సినీనటి బొమ్మ. ఓ ప్రక్క ఎత్తిన మంచం. ఓ టీపాయ్. జోగారావ్ కూనిరాగంతో చాపమీద కూర్చుని ఉల్లిపాయలు తరుగుతున్నాడు.)

జాకీ : జోగారావ్ అదేమిట్రా అసుర సంధ్యవేళ నట్టింట్లో కూర్చుని శోకాలు పెడుతున్నావ్.

జోగా : ఉల్లిచేసిన మేలు తల్లి చేయదన్నాడు శాస్త్రకారుడు. ఇదేమిటో పెళ్ళాంలా ఏడిపిస్తోంది.

జాకీ : వేరీజ్... మిస్సెస్ జోగారావ్?

జోగా : పుట్టింటికెళ్ళింది.

జాకీ : ఏమిటి పెళ్ళయి మూణ్ణెల్లు కాలేదు. అప్పుడే పురిటికి పంపావు. నువ్వు అసాధ్యుడివిరా.

జోగా : నీ బొంద. వాళ్ళ బామ్మకి సీరియస్ అని టెలిగ్రాం వచ్చింది.

జాకీ : అయితే నిత్యం స్వయం పాకమేనన్నమాట ఇవ్వాళ స్పెషలేమిటి?

జోగా : బోరు కొడ్తోంది - అందుకని పకోడీలు చేసుకుంటున్నా.

జాకీ : (వాసన చూస్తాడు, చుట్టూ తిరిగి)

జోగా : అదేమిటి కుక్కలాగ.

జాకీ : పకోడీలు చేస్తున్నావా? అమ్మ నా కొడకో, నేను కలిస్తే బిల్లెక్కువౌతుందని ఒక్కడివే యిలా రహస్యంగా తాగుతున్నావా.

జోగా : ఏమిటీ?

జాకీ : ఏంటా ? విషంరా. ఒరే జోగారావ్. మిత్రద్రోహం రా. ఒంటరిగా మందు కొడ్తే లివరొచ్చి పోతావ్.

జోగా : నువ్వేం శపించక్కర్లేదు. నేను మందు మానేశాను.

జాకీ : మందు మానేశావా? ఎవడికి చెప్తున్నావ్ కథ...

జోగా : కథ కాదు... పచ్చి నిజం... నీ మీద ఒట్టు.

జాకీ : ఛస్. నోర్ముయ్. మొన్న శుక్రవారం బాషాగాడితో బైసన్ బార్‌లో...

జోగా : అవును! ఎంత ఒక్క బీరు...

జాకీ : నిన్న - బాబ్జీగాడితో - కోణార్క్‌లో...

జోగా : అవును! ఎంత - రెండు పెగ్గులు, ఇవాళ ఆదివారం... ఇవ్వాళ నుంచీ మానేశాను.

జాకీ : ఒరేయ్... నువ్వు పొట్టి శ్రీరాములులాగా 50 రోజులు తిండి మానేశావంటే నమ్ముతాను, అంతేగాని ముందు మానేశావంటే ఛస్తే నమ్మను.

జోగా : మొదట్లో మా ఆవిడకూడా నమ్మలేదు. అందుకని కోపమొచ్చి, ఇవ్వాళ ముహూర్తం పెట్టుకున్నాను. అంతే. నో డ్రింక్స్.

జాకీ : అంటే మీ ఆవిడ మానెయ్యమంటే మానెయ్యడమేనాంట...

జోగా : ఏం చెయ్యమంటావ్ రా! కిళ్ళీ వేసుకొచ్చినా నోరు వాసన చూస్తోంది. అనుమానం వస్తే చాలు అలిగి కూర్చుంటోంది. నో ఫుడ్. నో బెడ్ - ఛావనా-

జాకీ : అంటే బ్లాకు మెయిల్ చేస్తోందన్నమాట. అయినా చూడ్డానికి అంత ఇన్నోసెంటుగా కన్పిస్తుంది... అప్పుడే యింత అథారిటీ చెలాయిస్తోందా ?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1219**

* * *

**Read other books of Tanikella Bharani@**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Tanikella+Bharani&id=36**